క్లుప్తంగా

నేడు నాంపల్లి బంద్

నాంపల్లి : నాంపల్లి మండలానికి 100 పడకల ఆస్పత్రి కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి బంద్‌కు పిలుపునిచ్చారు. మండల అభివృద్ధికి ప్రతి పార్టీ మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు గాదెపాక వేలాద్రి, ఎస్కే ఖజాబీ, కర్నె యాదయ్య, పానగంటి మహేష్, నాంపల్లి సతీష్, రాంబాబు, ఆంజనేయులు, మదన్ కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గోవర్ధన్

చిట్యాల : పట్టణానికి చెందిన కుకుడాల గోవర్ధన్‌ను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. ఆయన ప్రస్తుతం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గోవర్ధన్ ఎన్నికపై యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ పగిడిపాటి నర్సింహ, చిట్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షుడు రంగా రామలింగయ్య, స్వరూపరాణి, కోశాధికారి కుర్రె శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

నేడు 'చలో కిష్టాపురం'

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టనున్న చలో కిష్టాపురం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు కోరారు. ఉదయం 6 గంటలకు మునుగోడు అంబేడ్కర్ చౌరస్తా నుంచి అఖిలపక్ష పార్టీల నాయకులు పాదయాత్ర ప్రారంభించి 11 గంటలకు కిష్టాపురం చేరుకుని అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

కనగల్ : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునితా కృష్ణయ్య గౌడ్, ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, ఆర్టీసీ కంట్రోలర్ శంకరయ్య పాల్గొన్నారు.


30న అమరవీరుల సంస్మరణ సభ

చండూరు : ఈ నెల 30వ తేదీన గట్టుప్పల మండల కేంద్రంలో జరగనున్న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, పగిళ్ల శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కుక్కనూరు నగేష్, ఖమ్మం రాములు, బొట్ట శివకుమార్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

నల్లగొండ రూరల్ : ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కార్మికుల కన్వీనర్ దండెంపల్లి సరోజ, పట్టణ అధ్యక్షుడు రుద్రాక్షి యాదయ్య, కట్ట అంజయ్య, శివయ్య, రేణుక, సైదమ్మ, దుర్గయ్య, పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం



కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

శాలిగౌరారం : మండలంలోని గురజాల గ్రామంలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ గుండా శ్రీనివాసులు, ఎంపీటీసీ నక్క శంకరమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకన్న, మాజీ సర్పంచ్‌లు గూని మల్లయ్య, ననుబోతు అంజయ్య, పొన్నబోయిన వెంకన్న, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిట్యాల : మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. వెలిమినేడులో అనారోగ్యంతో మృతిచెందిన దేశబోయిన మల్లమ్మ(70), చిన్నకాపర్తిలో గుండెబోయిన పర్వతాలు(60)ల మృతదేహాలకు నివాళులర్పించి, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. చిట్యాలకు చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోటి కృష్ణారెడ్డి భార్య లక్ష్మి పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముమ్మరంగా మొక్కల పెంపకం

- 22 గ్రామ పంచాయతీల్లో 2.20 లక్షల మొక్కల పెంపకం
- ప్రతి నర్సరీలో 10వేల మొక్కలు



కట్టంగూర్ నర్సరీలో పెంచుతున్న మొక్కలు

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో గల నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. తొమ్మిదో విడతలో విరివిగా మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కట్టంగూర్ మండలంలో జూన్ మొదటి వారం నాటికి 2.20 లక్షల మొక్కలను పెంచేందుకు ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 10వేల మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించారు.

22 గ్రామాల్లో నర్సరీలు

కట్టంగూర్ మండలంలోని మొత్తం 22 గ్రామ పంచాయతీలకు గాను 22 జీపీల్లో అధికారులు నర్సరీలను ఏర్పాటు చేశారు. ప్రతి జీపీలో 10వేల చొప్పున మొక్కలు పెంచేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా నర్సరీల్లో పలు రకాల పండ్ల మొక్కలు, ఉసిరి, జామ, బొప్పాయి, తులసి, దానిమ్మ, సీతాఫలం, కానుగ, మునగ, పచ్చగన్నేరు, ఎర్ర గన్నేరు మొక్కలను పెంచుతున్నారు. వారం రోజులుగా మండలంలో ఎండ తీవ్రత పెరగడంతో మొక్కలు వాడు పడుతున్నాయి. దీంతో అధిక ఉష్ణోగ్రతల నుంచి మొక్కలను కాపాడేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో హైవే పక్కన నాటిన మొక్కలు ఇప్పటికే ఏపుగా పెరిగాయి. ఎండ తీవ్రత పెరగడంతో హైవే పై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ప్రజలు మధ్యాహ్న సమయంలో కొంతసేపు చెట్ల నీడలో సేద తీరి ఉపశమనం పొందుతున్నారు.

జూన్ మొదటి వారంలో మొక్కలు సిద్ధం



ఉపాధి హామీ పథకం కింద మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో గల నర్సరీల్లో 2.20 లక్షల మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జూన్ మొదటి వారం నాటికి నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉంటాయి.

– కడియం రాంమోహన్, ఏపీఓ, కట్టంగూర్

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



తిప్పర్తిలో సమ్మె చేస్తున్న వీఓఏలు

రామగిరి(నల్లగొండ) : వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో వీఓఏలు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకురాలు మంగమ్మ, వీఓఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, అవుట సైదులు, సువర్ణ, సామ్రాజ్యం, పరశురామ్, జానకమ్మ, రాణి, పుష్ప, లక్ష్మి, రమణ, నాగమ్మ, హేమలత, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏలు సోమవారం చండూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం మాట్లాడుతూ వీఓఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిట్యాల : స్వయం సహాయక సంఘాల బలోపేతానికి పనిచేస్తున్న వీఓఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో చేపట్టిన నిరవధిక సమ్మెను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అర్హత కలిగిన వీఓఏలకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షురాలు ఏదుళ్ళ లక్ష్మి, ఉపాధ్యక్షురాళ్లు గుడిసె పద్మ, మహంకాళి వనజకుమారి, ప్రధానకార్యదర్శి గుడిసె సువర్ణ, సహాయ కార్యదర్శులు పాకాల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, కార్యవర్గ సభ్యులు అంతటి వినోద, చింతకింది సుమతి, బూరుగు జ్యోతి పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, గోర్ల యాదగిరి, సంధ్య, అరుణ తదిరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

కేతేపల్లి : తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ వీఓఏలు సోమవారం కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. ఈసమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమళ్ల సుధీర్ సంఘీభావం తెలిపారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండు సుశీల, ఏడాకుల సంధ్య, ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య, వీఓఏలు వాణి, రాణి, మరియరోజా, భాగ్యలక్ష్మి, ముషం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీఓఏలు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. వీఓఏల సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య నాయకులు సిరుపంగి రాములు సంఘీబావం తెలిపారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీఓఏ యూనియన్ కట్టంగూర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దపాటి నాగేష్ మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి, కార్యదర్శి బి. నాగేష్, ఉపాధ్యక్షురాలు పి.సులోచన, కంచర్ల సుజాత, కడారి జ్యోతి, నూనె శోభ, రెహనా, సీహెచ్ నాగమణి ఉన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వీఓఏలు చేపడుతున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వీఓఏలు రంగినేని చంద్రకళ, పాపాచారి, నక్క సిరియాల, రజిత, మమత, శోభ పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాంపల్లి చంద్రమౌళి, వీఓఏలు సైదాబేగం, వెంకటమ్మ, కళమ్మ, మమత, సుజాత, అలివేలు, సత్యం తదితరులు ఉన్నారు.

జెడ్పీ సీఈఓకు వినతి

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో డ్రెయినేజీలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో వరికుప్పల మల్లేష్, కొమ్మగోని భిక్షం, నాతి మల్లేష్, రాజు, అజిత్, శివప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం హన్మకొండ శరత్ మ్యాక్సి విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మొత్తం 13 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో ముగ్గురికి ఉచిత కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మరియదాస్, కార్యదర్శి సోమయ్య, కోశాధికారి భిక్షంరెడ్డి, శివకోటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు



నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ కార్యదర్శులు

నార్కట్‌పల్లి : తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ ప్రొబేషన్ కాలం పూర్తికావడంతో తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెగ్యులరైజ్ చేయకుంటే ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, అలెందర్‌రెడ్డి, శ్రీకాంత్, వెంకన్న, రాంబాబు, రామస్వామి, రమేష్, రాణి, స్వరూప, జానకమ్మ, సుమలత, మమత తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలి



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఈదులూరు గ్రామస్తులు

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు సోమవారం నల్లగొండలో అదనపు కలెక్టర్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు సుమారు కిలోమీటరు మేర సీసీ రోడ్డు మంజూరైందని, ఇళ్ల నిర్మాణాలను కూల్చివేసేందుకు అనుమతులు లేకుండా మార్కింగ్ వేస్తున్నారని వివరించారు. రోడ్డు విస్తరణ పనులు చేపడితే 100 కుటుంబాలు నిర్వాసితులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న ఆగయ్య, చిలుకల సత్యనారాయణ, సింగం మల్లయ్య, నల్లబోయిన వెంకన్న, గుడుగుంట్ల నాగయ్య, భద్రయ్య, శివప్రసాద్, సర్దార్, అనిత ఉన్నారు.

వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

నార్కట్‌పల్లి : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి పథకంపై వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు చిరుమర్తి యాదయ్య, అంజయ్య, డాక్టర్లు సారా సుల్తానా, సల్మాసుల్తానా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, ఈద నర్సింహ, సీహెచ్‌ఓ బడుగు శ్రీరాములు, శైలజ, సురేందర్, పద్మ, చంద్రకళ, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మతాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలి



నకిరేకల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



టీఎన్జీఓ భవన్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

రామగిరి(నల్లగొండ) : మతాలకతీతంగా సోదరభావంతో మెలగాలని డీఈఓ భిక్షపతి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, గఫార్, తయ్యబ్, మౌలానా అబ్దుల్ వాహిద్, ఖాదర్, అన్సారీ, హబీస్ మహ్మద్, ఎడ్ల సైదులు, పెరమాళ్ళ వెంకటేశం, శేఖర్‌రెడ్డి, నరసింహ, వెంకన్న, మురళయ్య, సైదులు పాల్గొన్నారు.

పానగల్‌లో..

నల్లగొండ : పానగల్‌లోని 3వ వార్డులో కమ్మనబోయిన జాని ఆధ్వర్యంలో ముస్లింలకు సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, యూసుఫ్ వాసిం, మాజీద్ అత్తర్, గుండెగోని యాదయ్య, ఆలకుంట నాగరాజు, వెంకట్, సురేష్, గిరి, దామోదర్, సత్తయ్య పాల్గొన్నారు.

టీఎన్జీఓ భవన్‌లో..

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని టీఎన్జీఓ భవన్‌లో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, టీజీఓ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహాచారి, రాష్ట్ర కార్యదర్శి మాధవి, కోశాధికారి జయరావు, దయాకర్‌రావు, పంతులు శ్రీనివాస్, ఏనుగు భిక్షమయ్య, పుట్ట సునిత, డి.లక్ష్మి, ఎం.సునీత, పద్మ, డీవి రాజు, ఎండీ.అన్వర్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : ప్రభుత్వ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి దావత్-ఏ-ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, తహసీల్దార్ ప్రసాద్ నాయక్, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, రశీద్ మౌలాన, జాఫర్, అమీర్ పాష, మెయిజ్, యుసఫ్, మహ్మద్ అలీ పాల్గొన్నారు.

నాంపల్లి : రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను ముస్లింలకు ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఈద శేఖర్, రాములు, వెంకటయ్య, అబ్బాస్, ఆర్‌ఐ దయాకర్‌రెడ్డి, షర్ఫొద్దీన్ ఉన్నారు.

మునుగోడు : బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మునుగోడులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ క్యాక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, ముస్లిం మత పెద్దలు అన్వర్, సాజిద్, వాజీద్, షఫీమహ్మద్, బీఆర్‌ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, జెట్టి గణేశ్, అనంత లింగస్వామి, జంగిలి నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : కేతేపల్లిలోని రైతు వేదికలో ముస్లింలకు రంజాన్ కానుకలను నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కోట వెంకటేశ్వరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



విస్తరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. నకిరేకల్‌లో రూ.26 కోట్లతో సాగుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా రోడ్డు మధ్యలోనుంచి 50 ఫీట్ల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, కొండ శ్రీను, రాచకొండ సునిల్, పల్లె విజయ్, బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు



మునుగోడు : పలివెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు : రైతులు తాము పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, తహసీల్దార్ ఎం. కృష్ణారెడ్డి, ఎంపీడీఓ జానయ్య, సర్పంచ్‌లు గజ్జల బాలరాజుగౌడ్, నడిపల్లి యాదయ్య, పందుల మారయ్య, వల్లూరి పద్మలింగయ్య, ఎంపీటీసీలు చెర్కు కృష్ణయ్య, మందుల లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కొండపాకగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొమరబోయిన మల్లేషం, కొత్త నర్సింహ, అల్లుబెల్లి ఇందిర సత్తిరెడ్డి, మేక వెంకట్‌రెడ్డి, నర్సింహాచారి, మల్లేషం, మహాలింగం, పరమేష్, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తొండల్‌వాయి, బాజకుంట, ఔరవాణి, చౌడంపల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్ బింగి కొండయ్య సరిత రవీందర్‌రెడ్డి, అండాలు నర్సింహ, మధులు ప్రారంభించారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : మండలంలోని గురజాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నక్క శంకరమ్మ, సంఘబంధం అధ్యక్షురాలు అనిత, ప్రతినిధులు లక్ష్మి, విజయనిర్మల, మాజీ సర్పంచ్‌లు గూని మల్లయ్య, ననుబోతు అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని రామగిరిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బండారు శంకర్‌తో కలిసి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ప్రధాన కార్యదర్శి చాడ హరీష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీను, చిరబోయిన పరమేష్, నర్సయ్య, నిమ్మల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జెడ్పీటీసీ సుంకరి ధనమ్మతో కలిసి వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, దేవరపల్లి సత్తిరెడ్డి, సర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ, సామిడి మోహన్ రెడ్డి, మర్రి జలందర్‌రెడ్డి, అర్రూరి లాలమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్లు ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, మామిడి శ్రీరాములు, గంగాపురం భాస్కర్, మురళి, గోపయ్య పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మండలంలోని నర్సింహాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మీనగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పవన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం ప్రభాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీలాదర్ ఆంజనేయులు, డైరెక్టర్లు దండిగా సత్తయ్య, సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్ష



రిలే దీక్షలో కూర్చున్న అఖిలపక్ష నాయకులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ను వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక బస్టాండ్ వద్దగల అంబేడ్కర్ విగ్రహం ఎదుట అఖిలపక్ష నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంతకు ముందు మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు ర్యాలీ నిర్వహించి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. బంద్‌లో భాగంగా పలు వ్యాపార, వాణిజ్య, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లా యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఉప సర్పంచ్ అలివేలునరసింహ, గుణగంటి వెంకటేష్, రాందాసు శ్రీనివాస్, బాలయ్య, దీపికారెడ్డి, నరసింహగౌడ్, పగడాల లింగయ్య, ఎండీ.షర్ఫొద్దీన్, ఇబ్రహీం, జమ్ముల వెంకటేష్, తిరుపతయ్య, పుప్పాల యాదయ్య, శ్రీను నాయక్, నరసింహ, సిరిపంగి శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

నల్లగొండ : పట్టణంలోని శాస్త్ర పాఠశాల విద్యార్థులు ఈ అభ్యాస అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఐఐటీ ఒలింపియాడ్ పరీక్షల్లో మొదటి, రెండవ ర్యాంకులతోపాటు వివిధ కేటగిరిలో 20 మందికి పైగా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ, శాంతా బయోటెక్ చైర్మన్, డాక్టర్ వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ లింగయ్యగౌడ్ అభినంధించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



చిట్యాలలో ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నల్లగొండ రూరల్, చిట్యాల, నార్కట్‌పల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ వినయ్‌క్రిష్టారెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన చిట్యాల మండలంలోని చిట్యాల, వట్టిమర్తి, నేరడ, నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, నల్లగొండ మండలంలోని ఆర్జాలబావి, చందనపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయాచోట్ల కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల పంట నమోదు వివరాలను మొదటగా పరిశీలించిన తర్వాతనే కొనుగోళ్లు జరపాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాలు పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని మ్యాచర్ సరిగ్గా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ కాళిందిని, సీఈఓ అనంతరెడ్డి, తహసీల్దార్ పులి సైదులు, ఎంపీడీఓ యాదగిరి, ఏఓ గిరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, ఆర్‌ఐలు లింగస్వామి, మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, సూపర్‌వైజర్ నాగరాజు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన దండు నర్సమ్మ అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందింది. ఈమేరకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నాంపల్లి మండలం తుంగపహాడ్‌లో..

నాంపల్లి : మండలంలోని తుంగపహాడ్ గ్రామానికి చెందిన పుల్కరం శివలీల అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు గ్రామానికి చెందిన బీజేపీ నేత నేతళ్ళ కొండల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్కరం యాదయ్య గ్రామస్తులు ఉన్నారు.